క్లుప్తంగా

5న మాదిగల ఆత్మీయ సమావేశం



దుర్గి: దళిత వర్గాల ప్రజలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యతను కల్పించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే తమ మద్దతు ఉంటుందని మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులిమెల ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన దుర్గిలో విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 5న ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు మాచర్లలోని మానుకొండ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమావేశానికి మాదిగ సోదరులందరూ తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు హాజరుకానున్నారని తెలిపారు.

నేడు ముటుకూరులో ఎన్నికల ప్రచారం

దుర్గి: మండలంలోని ముటుకూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం 4గంటల నుంచి పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. మొదటిసారిగా అనిల్ కుమార్ యాదవ్ ముటుకూరు గ్రామానికి రానున్న సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త తమ కార్యక్రమంగా భావించి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రేపు వైఎస్సార్‌సీపీ రజక ఆత్మీయ సమావేశం

దుర్గి: రానున్న ఎన్నికల్లో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్‌లకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ రజక ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు రజక సంఘ నాయకులు తెలిపారు. మాచర్ల నియోజక వర్గంలోని అన్ని మండలాల రజక సోదరీ, సోదరీమణులు మాచర్లలోని మానుకొండ కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్న సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అన్ని రంగాల్లో రజకులకు సముచిత స్థానాన్ని కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, అనిల్‌కుమార్ యాదవ్ గెలుపు కోసం తమ సామాజిక వర్గం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగెండ్ల లక్ష్మీనారాయణ, ముటుకూరు శివ, తాళ్ళూరి శ్రీను, కందుకూరి శ్రీను, వీరాయిపాలెం ఆదినారాయణ, నాగెండ్ల చిన అంజి తదితరులున్నారు.

చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోవద్దు



గురజాల: చంద్రబాబు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ అంద్రెయ్యలు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 17, 2,3 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డికి మద్దతుగా బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళదామన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీల మాటలు ఎవరూ నమ్మవద్దని అలవి కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి రావాడానికి చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలు వీరారెడ్డి, నగర పంచాయతి వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, మాజీ జడ్పీటీసీ బాసిరెడ్డి ఇష్టకామిరెడ్డి, మన్నెం ప్రసాద్,షేక్ నాగులుమీరా, షేక్ సుభానీ, గంధం చిన్నా,బండి రవికుమార్, మంచి అంజి, తదితరులున్నారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

ఎంపీడీఓ పెదప్రోలు శంకర్‌రావు



రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి పని అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని ఎంపీడీఓ పెదప్రోలు శంకర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మండలంలోని మంచికల్లు గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన మేజర్ కాల్వ అభివృద్ధి పనులను, ఫారెస్ట్ భూమిలో తీస్తున్న నీటిగుంటలను ఆయన పరిశీలించి, మస్టర్‌ను తనిఖీ చేసి మాట్లాడారు. ప్రస్తుతం మండలంలో 4,130 మంది ఉపాధి పనులకు వస్తున్నారని, వారికి రోజుకు వేతనం రూ.300 ఉపాధి కూలీలకు ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏపీవో జి. జయచంద్ర కుమార్, ఎఫ్ఏ దాసరి రమేష్ తదితరులున్నారు.

ఏంటయ్యా మాకి కష్టాలు..మా బిడ్డ వరాలయ్యా...రాజన్న బిడ్డ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాకు వలంటీర్ల ద్వారా ప్రతి నెల 1వ తేదీన తెల్లారేసరికి ఇంటికి తీసుకు వచ్చి మా కష్టాలు గమనించి మాకు పింఛన్ ఇచ్చేవారయ్యా, చంద్రబాబు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసి రెండు నెలల నుంచి మా ఇంటికి పింఛన్ రానివ్వకుండా చేశారు. వలంటీర్‌ను కనపడకుండా చేశాడు. గత నెలలో సచివాలయాల చుట్టూ తిరిగి అల్లాడిపోయాం. ఈ నెల బ్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చింది. మా బాధ ఆలకించే జగన్‌మోహన్‌రెడ్డిని ఈ సారి ఎన్నికల్లో గెలిపించుకుంటామయ్యా. ఈ ఎండల్లో ఇలా కష్టాలు పడలేం. ఇలా పడిగాపులు కాయలేం. వృద్ధాప్యంలో మమ్మల్ని ఇంతగా ఇబ్బంది పెడుతున్న చంద్రబాబు బాగుపడడయ్యా అని పలువురు అవ్వాతాతలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.



ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద పింఛన్ నగదు కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు

బాబుతోనే... మాకు ఈ కష్టాలు..!

- గ్రామాల్లో పింఛన్ దారుల అగచాట్లు
- బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్న అవ్వాతాతలు, వికలాంగులు

పిడుగురాళ్ల: పింఛన్ల కోసం గురువారం పిడుగురాళ్లలోని బ్యాంకుల వద్ద, బ్యాంకులకు అనుసంధానమైన బిజినెస్ పాయింట్‌ల వద్ద అవ్వాతాతలు పడిగాపులు కాసి ఇబ్బందులు పడ్డారు. బ్యాంకు ఖాతా ఎప్పుడో తెరిచాను. ఆ బ్యాంక్ ఖాతా ఉందో లేదో కూడా నాకు తెలియదయ్యా. సచివాలయానికి వెళ్లి బ్యాంక్‌లో నీ డబ్బులు జమ అయ్యాయన్నారు. తీరా ఇక్కడికి వస్తే నువ్వు బ్యాంక్ ఖాతాలో మినిమం నగదు ఖాతాలో ఉంచలేదని రూ. 500లు కట్ చేసుకుని ఇస్తున్నారు. అదే వలంటీర్ అయితే ఖచ్చితంగా రూ.3 వేలు నగదు ఇచ్చేది. కొన్ని చోట్ల అసలు ఖాతా పని చేయటం లేదని, మళ్లీ ఖాతా పని చేయాలంటే కొంత నగదు జమ చేయాలని బ్యాంకుల వారు చెబుతున్నారు. అసలు మా నగదు మేము తీసుకోకుండా చేసిన చంద్రబాబు మా ఉసురు పోసుకుని తప్పకుండా ఓడిపోతాడయ్యా అని శాపనార్థాలు పెట్టారు.



పిడుగురాళ్ల ఎస్‌బీఐ బీసీ పాయింట్ వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు

మళ్లీ మా బిడ్డ ప్రభుత్వమే రావాలి



మాది పిడుగురాళ్లకు దగ్గరలోని చంద్రాజుపాలెం అయ్యా. ఉదయం అనగా బ్యాంకు వద్దకు వస్తే బీసీ పాయింట్ వద్దకు వెళ్లమని చెప్పారు. ఉదయం నుంచి ఇక్కడే పడిగాపులు కాస్తున్నాం. కానీ ఇంకా పేరు రాలేదు. గతంలో అయితే వలంటీర్ ఉదయాన్నే 6 గంటలకు వచ్చి పింఛన్ ఇచ్చేవాడు. మళ్లీ మా బిడ్డ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే కావాలయ్యా.

– నరసమ్మ, చంద్రపాలెం

రెండు రోజుల నుంచి తిరుగుతున్నానయ్యా



గత నెలలోనే కంటికి ఆపరేషన్ చేయించుకున్నాను. కంటికి సమస్య వస్తుందని డాక్టర్లు పనికి పోవద్దన్నారు. పింఛన్ డబ్బులు వస్తాయని బ్యాంక్ వద్దకు రెండు రోజుల నుంచి తిరుగుతున్నా. కానీ ఇంకా డబ్బులు ఖాతాలోకి రాలేదు. అసలు చంద్రబాబునాయుడు మాపై ఇంత పగబట్టాడేంటయ్యా. మేము ఓట్ల ద్వారా మా బలం ఏమిటో చూపిస్తాం.

– గొగిరెడ్డి లచ్చమ్మ, పిడుగురాళ్ల

మండుటెండలో అల్లాడిన వృద్ధులు

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పింఛన్ల లబ్ధిదారులు పెన్షన్ డబ్బుల కోసం గురువారం వివిధ బ్యాంకుల ముందు భగభగ మండుతున్న ఎండలో పడిగాపులు కాశారు. మండలంలోని 11 గ్రామాల్లో మొత్తం 5,433 మంది పింఛన్ లబ్ధిదారులకు గురువారం వారి బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేయగా వారు నగదు తీసుకోవడానికి పడరాని పాట్లు పడ్డారు. బ్యాంక్ ఖాతాలు లేని వారు ఏం చేయాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక యూనియన్ బ్యాంక్‌కు జనరేటర్ లేకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో అంధకారంలో వృద్ధులు క్యూలైన్‌లో నిలబడలేక తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. బ్యాంకు పింఛన్ లబ్ధిదారులతో కిక్కిరిసిపోవడంతో లోపల ఉండలేక, బయట మండుటెండలో నిలబడలేక దిక్కుతోచని స్థితిలో అల్లాడిపోయారు. మాకు ఈ పరిస్థితి కల్పించిన వారికి మా పాపం తగలకపోతుందా అని శాపనార్థాలు పెట్టారు.



రెంటచింతల యూనియన్ బ్యాంక్ ముందు వృద్ధుల పడిగాపులు



రెంటచింతల యూనియన్ బ్యాంక్ ఆవరణలో కిక్కిరిసిన వృద్ధులు

పెన్షన్ల కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు

కారెంపూడి: బ్యాంకుల వద్ద పింఛన్‌దారులు పెన్షన్ డబ్బు కోసం గురువారం బ్యాంకుల వద్ద పడిగాపులు పడ్డారు. బ్యాంకు తీయక ముందే పింఛన్ దారులు బ్యాంకుల వద్ద వేచి ఉండడం కనిపించింది. బ్యాంకుల్లో ఎక్కడ చూసినా పింఛన్‌దారులే ఎక్కువగా కనిపించారు. దీంతో అవ్వాతాతలకు సేవలందించేందుకు బ్యాంకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఎస్‌బీఐ మేనేజర్ ఏడుకొండలు ప్రత్యేకంగా మూడు కౌంటర్లు ఏర్పాటు చేసి పెన్షన్ల డబ్బు పంపిణీ చేయించారు. అసలే ఎండలు తీవ్రంగా ఉండడంతో వృద్ధులు, ఇతరులు పింఛన్ డబ్బు కోసం శ్రమించాల్సి వచ్చింది. ఒకటో తేదీ టంచన్‌గా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ అందించే వలంటీర్లను అందరూ తలుచుకున్నారు.



పెదకొదమగుండ్లలో బ్యాంకు వద్ద పింఛన్‌దారుల పడిగాపులు

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- తుది ఓటరు జాబితా 2,62,404 ఓట్లు
- స్త్రీలు 133743, పురుషులు 1,28,639
- నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్



మాచర్ల రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఫైనల్ ఓటర్ల జాబితా, పోస్టల్, పిడబ్ల్యూడి ఓట్లు వేసేందుకు కేంద్రంలో ఎంపిక చేసి బ్యాలెట్ ముద్రణ, ఈవీఎంలు, సింబల్ తయారైపోయిందని జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజక వర్గ ఎన్నికల రిటరి్నంగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్ తెలిపారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 29న ఎన్నికల్లో పోటీ చేసే వారి విత్‌డ్రా అనంతరం 15 మంది బరిలో నిలిచారని, వారికి ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్లు గుంటూరులో తయారు చేయించామని, ఈవీఎంలు, బ్యాలెట్ల ముద్రణ కర్నూలు ప్రభుత్వ కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఫైనల్ ఓటరు జాబితాలో 2,62,404 ఓట్లు ఉన్నాయని, వీరిలో పురుషులు 1,28,639, స్త్రీలు 1,33,743, ట్రాన్స్ జెండర్స్ 22, ఓవర్‌సీస్ 52, సర్వీసు 114, వీరిలో 18 నుంచి 19 వయసులో ఉన్న యువత 6790, ఓటు వేయలేక ఇంటి వద్దే ఉండి ఓటు వినియోగించుకునే వారి సంఖ్య 3252 (పిడబ్ల్యూడి)గా గుర్తించినట్లు చెప్పారు. మొత్తం 299 పోలింగ్ బూత్‌లలో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, లోపల 1, బయట 1 కెమెరాను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు ఈ నెల 5 నుంచి 7 వరకు పట్టణంలోని జెడ్పిహెచ్ బాలికోన్నత పాఠశాలలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నియోజక వర్గంలో 299 పోలింగ్ కేంద్రాలుండగా వెబ్ క్యాస్టింగ్ కెమెరాల ఏర్పాటుతో పాటు , మూడు కంపెనీల కేంద్ర బలగాలతో ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 33లక్షల నగదును స్వాధీన పరుచుకున్నట్లు వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని కోరారు.

గిరిజనుల కుటుంబాల్లో వెలుగులు నింపిన జగన్

వైఎస్సార్‌సీపీ ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతునాయక్



వెల్దుర్తి: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపారని వైఎస్సార్‌సీపీ ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్ అన్నారు.గురువారం మండలంలోని చిన పర్లపాయి తండా, పిచ్చయ్య బావి తండా, శివలింగాపురం, మండాది గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 90శాతం మంది ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వారేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ మోనటరింగ్ కమిటి సభ్యులు సభావత్ రవినాయక్, సర్పంచ్ కె శ్రీనునాయక్, జిల్లా అటవీ హక్కుల కమిటీ సభ్యుడు రంగానాయక్, ఎంపీటీసీ కేలా నాయక్, గిరిజన నాయక్‌లు ఎం అంజనీకుమార్ నాయక్, స్వాతంత్ర్యనాయక్, సంతోష్ నాయక్, రాములు నాయక్ తదితరులున్నారు.

డ్వాక్రా మహిళలను మోసం చేసిన చంద్రబాబు

కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల రూరల్: డ్వాక్రా రుణమాఫీ చేస్తానని డ్వాక్రా మహిళలను, రైతు రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేసింది చంద్రబాబు అని కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్, వైఎస్సార్ సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు, అంజిపురం, వీరాపురం గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. తుమ్మలచెరువు గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాల పట్ల అభిమానం కలిగిన వ్యక్తి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ముస్లింల రిజర్వేషన్ తొలగిస్తానన్న బీజేపీతో జతకట్టిన చంద్రబాబుకు వారి ఓట్లు అడిగే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులకు టికెట్ ఇచ్చి, బీసీ కులానికి చెందిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి టికెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సే సీఎం జగన్ లక్ష్యం

జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి

రెంటచింతల: రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. గురువారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చిన ఘనత ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికే దక్కుతుందన్నారు. రెంటచింతలకు రూ. 3 కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సీఎం జగన్ సుపరిపాలనలో మండలంలో 5,718 మంది విద్యార్థులకు అమ్మఒడి ద్వారా రూ. 26.29 కోట్లు, జగనన్న విద్యా దీవెన కింద 2,788 మందికి రూ. 10.17 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద 2,309 మందికి రూ. 4.38 కోట్లు అందచేసి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. మండల పరిధిలోని రైతులకు రైతుభరోసా పథకం కింద రూ. 38 కోట్లు, వైఎస్సార్ ఉచిత పంట భీమా పథకం కింద 4,466 మంది రైతు సోదరులకు రూ. 2.05 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు ద్వారా 2,603 మంది రైతన్నలకు రూ. 75 లక్షలు వైఎస్సార్ సున్నా వడ్డీ(ఎస్‌హెచ్‌జీఎస్) పథకం ద్వారా రూ. 1.80 కోట్లు 10,161 రైతులకు అందచేసి సీఎం జగన్ తాను రైతుల పక్షపాతిగా నిరూపించుకున్నారన్నారు. డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద 2,498 మందికి రూ. 9.76 కోట్ల విలువైన వైద్యం చేయించిన సీఎం జగన్‌కు మండల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. జగనన్న పాలనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మండల ప్రజలకు మొత్తం రూ. 166.25 కోట్లు లబ్ధిపొందినట్లు తెలిపారు. సమావేశంలో దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్‌రెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, పార్టీ నేతలు పేర్ల ముత్తయ్య, ఏరువ ప్రతాప్ రెడ్డి, తదితరులున్నారు.

మేలు చేసిన వారిని గెలిపించుకుందాం



26వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పోలేరమ్మ గుడి బజారు ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

మాచర్ల : ఈ ఎన్నికల్లో మనకు మేలు చేసిన వారిని గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. నియోజక వర్గంలో ముస్లింలు, కాపులకు ఎంతో మేలు చేసిన నియోజక వర్గ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వార్డు కౌన్సిలర్ షేక్ దస్తగిరి, నియోజక వర్గ నాయకుడు యరబోతుల శ్రీనివాసరావు, మారాబత్తుల శ్రీను, మార్కెట్ యార్డు డైరెక్టర్ ట్రాక్టర్ కరిముల్లా, మైనారిటీ నియోజక వర్గ నాయకులు షేక్ నాగూర్‌వలీ అన్నారు. బుధవారం 26వ వార్డులో కౌన్సిలర్ షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నియోజక వర్గ నేత గులాం హుస్సేన్, సీలింగ్ బాషా, నాయకులు వెలిదండి శంకర్, నక్షత్రపు శేఖర్, మారాబత్తుల శ్రీను, దీర్ఘాల నాసరయ్య, కౌన్సిలర్లు షేక్ సుభాని, మస్తాన్ వార్డుకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కారెంపూడిలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం

కారెంపూడి: ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) గెలిపించాలని కోరుతూ మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కారెంపూడిలో గురువారం సాయంత్రం విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వార్డుల వారీగా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో బస్టాండ్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్ ఆర్యవైశ్య వీధిలో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా పీఆర్కేని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు బొమ్మిన అల్లయ్య, జెడ్పీటీసీ షేక్ షఫీ,రమావతు తేజానాయక్, పలిశెట్టి కోటేశ్వరరావు, కరాలపాటి సుబ్బారావు, ఎంపీటీసీ షేక్ ఆరీఫ్, వేముల లింగయ్య, చల్లా ప్రసాద్, బొంకూరి నాగేశ్వరరావు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ప్రచార పర్వం

- స్థానిక మేడ బజారులో ఎంపీపీ బొమ్మిన సావిత్రి పార్టీ నాయకులు బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాపులకు కమ్యూనిటీ హాలు నిర్మించడంతో పాటు రంగా విగ్రహం ఏర్పాటు చేయించారని అలాగే కల్యాణ మండపం నిర్మాణానికి రెండు కోట్ల విలువైన స్థలాన్ని కేటాయించారని అలాగే కాపు నేస్తం ద్వారా కాపులను ప్రభుత్వం ఆదుకుంటోంద పేర్కొంటూ ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేస్తారని సావిత్రి ఓటర్లకు వివరించారు. కాపుల బజారు. బస్టాండ్ సెంటర్, సుద్దగుంతల కాలనీలో ప్రచారం కొనసాగింది. పార్టీ నాయకులు మునసబు కోటేశ్వరరావు, కోరె సత్యం, పలిశెట్టి వెంకటేశ్వర్లు, కిల్లా కాశి, చింతల శ్రీను. బత్తిన వెంకయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

మంచి చేసిన వారికి మళ్లీ పట్టం కట్టండి

పిడుగురాళ్ల: ప్రతి ఇంటికి వచ్చి మంచి చేసిన వారికి మళ్లీ పట్టం కట్టాలని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 24, 25, 26 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీ ఉదయాన్నే 6 గంటల కల్లా పింఛన్ ఇచ్చే వలంటీర్ వ్యవస్థ కావాలో, ఎవరైనా చనిపోతే ఇచ్చే జన్మభూమి కమిటీల పాలన కావాలో మీరే నిర్ణయించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, కౌన్సిలర్ అన్నెం పద్మావతి వైఎస్సార్‌సీపీ నాయకులు కత్తెరపు రామ్ గోపాల్‌రెడ్డి, బత్తుల నాగిరెడ్డి, వెన్నా శ్రీనివాస్‌రెడ్డి, అన్నెం బంగారెడ్డి, వడ్డెగుంట సాంబయ్య, వెలిశల కృష్ణ, మరియదాసు, ముక్కాల పిచ్చయ్య, బొమ్మిరెడ్డి నర్సిరెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.



పులిపాడులో సంక్షేమం చార్టును అందిస్తున్న కొమ్మినేని వెంకటేశ్వర్లు



గాంధీ బొమ్మ సెంటర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కూటమి మాటలు నమ్మవద్దు

గురజాల: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి మాటలు నమ్మవద్దని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని పులిపాడు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి మద్దతుగా బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు, పల్లెగుంత, దైద, గొట్టిముక్కల, తేలుకుట్ల, గంగవరం గ్రామాల్లో ఈ కార్యక్రమాల్లో కొమ్మినేని బుజ్జి, వేముల చలమయ్య, కొమ్మినేని రవిశంకర్, పరిమి శ్రీనివాసరావు, కావూరి అంజిబాబు వి మల్లయ్య, షేక్ నాసర్‌సైదా, నరేష్ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కాసు

పిడుగురాళ్ల: టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి పలు సామాజిక వర్గాల వారు చేరారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సాదిక్, సయ్యద్‌ఆరీఫ్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరంతా ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి నచ్చి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో విశ్వనాథ్, బాలసుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణ్యం, ప్రభు, అబ్దుల్లా, సైదా, భాషా, శివారెడ్డి, సాగర్‌బాబు, సర్వరాజ్, అంజి, ఏసోబునాయక్, జాన్ సైదా పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ సీనియర్‌నాయకులు భవనాశి యల్లారావు, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, పట్టణ అధ్యక్షులు చింతా వెంకట రామారావు, గొట్టిముక్కల పవన్‌రెడ్డి పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.